VC NEWS
# వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
TELUGU DAILY NEWS
www.veguchukkanews.com
మంగళవారం 16 ఏప్రిల్ 2024
సంపుటి.01 సంచిక.262

## అబద్ధాలు చెప్పి అధికారంలోకి కాంగ్రెస్

పదేళ్లలో ప్రజలను పట్టించుకోని బిజెపి

ప్రజల కోసం బీఆర్ఎస్ పార్టీ పని చేస్తుంది

కోస్గి సభలో ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు



2 లో



2 లో

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో మరో రెండింటిని త్వరలో అమలు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఆగస్టు 15వ తేదీలోపు రైతులకు రూ.2 లక్షల మేర రుణమాఫీ చేస్తామని, వరి ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్‌ను వచ్చే సీజన్ నుంచి ఇస్తామని తెలిపారు.

# పంద్రాగస్టులోపు రుణమాఫీ

ఏకకాలంలో రూ.2 లక్షలు రద్దు చేసే బాధ్యత నాది..

వచ్చే సీజన్ నుంచి వరికి రూ.500 బోనస్

ఇందిరమ్మ కమిటీలతోనే పథకాలకు లబ్ధిదారుల ఎంపిక

ప్రధాని మోదీతో కేసీఆర్ చీకటి ఒప్పందం

ఐదు ఎంపీ సీట్లలో భారాస ఓట్లు భాజపాకు వేసేలా అవగాహన

కవిత బెయిల్ కోసం తెలంగాణ ఆత్మగౌరవం తాకట్టు

నారాయణపేట బహిరంగసభలో సీఎం రేవంత్‌రెడ్డి

ఎస్సీ వర్గీకరణ విషయంలో కేసీఆర్ పదేళ్లు నిర్లక్ష్యం చేశారు. అసెంబ్లీలో ఈ విషయంపై పోరాడితే.. నన్ను, సంపత్‌కుమార్‌ను కేసీఆర్ సభ నుంచి బయటకు పంపించారు. కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే లక్ష్మణ్‌ను విప్‌గా నియమించాం. పాల్వాయి రజనీని టీఎస్‌పీఎస్సీ సభ్యురాలిగా, నా పేషీలో అధికారిగా సంగీతను నియమించాం. మాదిగల ఆవేదన నాకు తెలుసు. కాంగ్రెస్ నియామకాల్లో మాదిగలకు న్యాయం చేసి సముచిత బాధ్యత కల్పిస్తా. సోనియాను ఒప్పించి ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటులో చట్టం చేసే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుంది.

**సీఎం రేవంత్ రెడ్డి**



## ఎన్నికలు ముగిసే వరకు సరిహద్దుల్లో నిఘా

**హైదరాబాద్:** ఎన్నికలు.. పారదర్శకంగా, అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పూర్తయ్యేందుకు మరింత సమన్వయంతో పనిచేయాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు నిర్ణయించాయి. తెలుగు రాష్ట్రాల ఎన్నికలకు సంబంధించిన అంశాలపై సచివాలయంలో ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారుల సమన్వయ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ సీఎస్ శాంతి కుమారి, ఏపీ సీఎస్ జవహర్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.. మే 13న పోలింగ్ సక్రమంగా జరిగేందుకు ఇప్పటికే సరిహద్దు జిల్లాల కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించామన్నారు. అక్రమ మద్యం, ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వివిధ వస్తువులు, మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేశాం, శాంతి భద్రతలు పూర్తిగా అదుపులో ఉన్నాయి. ఇదే వాతావరణాన్ని పోలింగ్ ముగిసే వరకు మరింత పకడ్బందీగా కొనసాగించేందుకు రెండు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల స్థాయి సమావేశం దోహదపడుతుంది. గోవా, కర్ణాటక తదితర రాష్ట్రాల నుండి అక్రమ మద్యం, డ్రగ్స్, ఇతర వస్తువులు రాకుండా సరిహద్దుల్లోని చెక్‌పోస్టుల్లో మరింత అప్రమత్తత అవసరం. పోలీసులు 36, ఆటవీ శాఖ 3, ఎక్సైజ్ 8, వాణిజ్యపన్నుల శాఖ 7 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశాయి.

## లిక్కర్ కేసులో కవితకు రిమాండ్ పొడిగింపు

23 వరకు జ్యుడిషియల్ రిమాండ్ విధింపు

విచారణకు సహకరించడం లేదన్న సిబిఐ

బయట బిజెపి చెప్పిందే..సిబిఐ అడిగిందన్న కవిత



2 లో



## గతం కన్నా మిన్నగా ధాన్యం కొనుగోళ్లు

**హైదరాబాద్:** తెలంగాణలో ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరితో రైతులు నష్టపోతున్నట్లు ప్రతిపక్షాలు చేస్తోన్న ఆరోపణల్లో ఏ మాత్రం నిజం లేదని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను గత ప్రభుత్వం కంటే ఎక్కువ ఏర్పాటు చేశామని తెలిపారు. ధాన్యం కొనుగోలు, రేషన్ సరఫరాల్లో ప్రభుత్వం సమర్ధవంతంగా ముందుకువెళ్తోందని చెప్పారు. తెలంగాణ ఏర్పాటు నుంచి ఇప్పటివరకు ఈ ఏడాది తప్ప.. గతంలో ఎప్పుడూ సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరగలేదన్నారు. రైతులు ధాన్యం మద్దతు ధరలకే అమ్ముకోవాలన్నారు. మేం ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం. ఇది మా గ్యారంటీ. గత ఏడాది 7,031 కొనుగోలు కేంద్రాలు ఉంటే.. ఇప్పుడు 7,149 ఏర్పాటుచేస్తున్నాం. ఇప్పటికే 6,919 కేంద్రాలు ప్రారంభించాం. కొన్నిచోట్ల ట్రేడర్లు కనీస మద్దతు ధర కన్నా ఎక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు వెంటనే రవాణా చేసేలా ఆదేశాలిచ్చాం. రైతులకు ధాన్యం డబ్బులు సకాలంలో బ్యాంకుల ద్వారా చెల్లించేందుకు చర్యలు తీసుకున్నాం. తెలంగాణ రైతులు ఒక్క గింజ ధాన్యం కూడా కనీస మద్దతు ధరకు తక్కువకు అమ్ముకోవద్దు. వ్యవసాయ ఉత్పత్తులలో లాభనష్టాలను చూడకుండా రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం చూస్తోంది. గత ప్రభుత్వం పౌర సరఫరాల శాఖను అస్తవ్యస్తం చేసింది. ప్రతీ జిల్లాలో రేషన్ బియ్యం రీసైకిలింగ్ మాఫియా తయారైందని ఉత్తమ్ అన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి 272 కంటే ఎక్కువ స్థానాల్లో గెలుస్తుందని, జూన్ 9వ తేదీన ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ ప్రమాణస్వీకారం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు.తప్పకుండా అన్ని గ్యారంటీలకు కట్టుబడి ఉన్నామని.. అమలు చేస్తామని హామీ ఇచ్చారు. 100 హామీలు ఇచ్చి పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. తాము ఐదు హామీలను ఇచ్చి 70 రోజుల్లో అమలు చేశామని తెలిపారు. సోమవారం నాడు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ధాన్యం కొనుగోలు, రేషన్ సరఫరాల్లో పూర్తిగా సమర్ధవంతంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకెళ్తుందని తెలిపారు.

ఏ ఒక్క రైతూ నష్టపోకుండా చర్యలు

మద్దతు ధరలకు మాత్రమే అమ్ముకోవాలి

బిఆర్ఎస్, బిజెపి ఆరోపణలపై ఉత్తమ్ మండిపాటు

# పంద్రాగస్టులోపు రుణమాఫీ

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో మరో రెండింటిని త్వరలో అమలు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఆగస్టు 15వ తేదీలోపు రైతులకు రూ.2 లక్షల మేర రుణమాఫీ చేస్తామని, వరి ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్‌ను వచ్చే సీజన్ నుంచి ఇస్తామని తెలిపారు. నారాయణపేటలో సోమవారం సాయంత్రం జరిగిన 'జనజాతర' బహిరంగసభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. 'ఎన్నికల కోడ్ రావడంతో రైతు రుణమాఫీని అమలు చేయలేకపోయాం. రాష్ట్రంలోని 69 లక్షల మంది రైతాంగానికి నారాయణపేట గడ్డ మీది నుంచి నేను మాట ఇస్తున్నా.. ఆగస్టు 15వ తేదీ లోపల రూ.2 లక్షల రైతు రుణమాఫీని అమలుచేసి తీరుతా. రూ.500కు గ్యాస్ సిలిండర్, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేసినట్లుగానే.. రైతులకు రుణమాఫీని ఏకకాలంలో, ఏకమొత్తంలో అమలు చేసే బాధ్యత నాది. వరికి రూ.500 బోనస్ ఇస్తామని చెప్పాం.. వచ్చే సీజన్ నుంచి దీన్ని అమలు చేస్తాం. ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం' అని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. మహబూబ్‌నగర్‌లో వంశీచంద్‌రెడ్డిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సీఎం తన ప్రసంగంలో అటు భాజపా, ఇటు భారాసలను దుయ్యబట్టారు. 'జైల్లో ఉన్న బిడ్డ కవితను కాపాడుకునేందుకు కేసీఆర్.. ప్రధాని మోదీతో చీకటి ఒప్పందం చేసుకుని, సుపారీ తీసుకున్నారు. భారాస ఆత్మగౌరవాన్ని మోదీ దగ్గర కేసీఆర్ తాకట్టు పెట్టారు. మహబూబ్‌నగర్, చేవెళ్ల, మల్కాజిగిరి, భువనగిరి, జహీరాబాద్.. ఈ ఐదూ కాంగ్రెస్ పార్టీ గ్యారంటీగా గెలిచేవి. ఈ నియోజకవర్గాల్లో భారాస ఓట్లు భాజపాకు వేయాలని చెబుతున్నారు. భారాస నేతలు తమ అభ్యర్థుల తరఫున ప్రచారం చేయడం లేదు. వంద రోజులు పాలించిన రేవంత్‌రెడ్డిని గద్దె దించమంటున్న కేసీఆర్.. పదేళ్లు అధికారంలో ఉన్న మోదీని దించాలని ప్రజల్ని ఎందుకు కోరడం లేదు? నేను ఒక్కరోజు కూడా సెలవు పెట్టలేదు. కష్టపడి పనిచేస్తున్నా. రేవంత్‌రెడ్డిని దెబ్బతీయాలని భారాస ఆలోచిస్తోంది. పాలమూరు బిడ్డ సీఎం అయితే ఓర్వలేకపోతున్నారు. కేసీఆర్ తర్వాత ఆయన కుమారుడు.. వారి బిడ్డలే ముఖ్యమంత్రి కావాలా? మాకు ఏం తక్కువ? నాపై కోపం ఉంటే నాతో కొట్లాడాలి. ధైర్యం ఉంటే గ్రామాలకు వచ్చి ఓట్లు అడగాలి.

**గద్వాల కోటలో కుతంత్రం**

అసెంబ్లీ ఎన్నికల్లో గద్వాల కోటలో కుతంత్రం చేసి.. భారాస, భాజపా ఒప్పందం చేసుకున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి సరితమ్మను ఓడించారు. అరుణమ్మ నాయకత్వంలో భాజపా ఓట్లన్నీ భారాసకు వేసి కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించారు. సరితమ్మ గెలిచి ఉంటే యాదవ బిడ్డ మంత్రి అయ్యేవారు. లోక్‌సభ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ భాజపా అభ్యర్థిని గెలిపించేందుకు భారాస ప్రయత్నిస్తోంది. భారాస అభ్యర్థి ఎక్కడున్నారో తెలియదు. ఈ లోక్‌సభ పరిధిలోని ఏడుగురు భారాస మాజీ ఎమ్మెల్యేలు ప్రచారం చేయట్లేదు. రేవంత్‌ను ఓడించాలని, మోదీని మరోసారి ప్రధానిని చేయాలంటున్న డీకే అరుణను నేను ప్రశ్నిస్తున్నా. మోదీ నుంచి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు 10 పైసల నిధులు, జాతీయ హోదా తెప్పించారా? కృష్ణా-వికారాబాద్ రైల్వే లైన్ గురించి మాట్లాడారా? పాలమూరు నుంచి లక్షల మంది వలస పోతుంటే పట్టించుకోలేదు. కాంగ్రెస్ 100 రోజుల పాలనలో.. 35 కోట్ల మంది ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం అమలు చేసినందుకు ఓడించాలా? పేదలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినందుకు ఓడించాలా? ఆడబిడ్డలకు రూ.500కే ఉచిత సిలిండర్ ఇచ్చినందుకా? పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నందుకు ఓడించాలా? కాంగ్రెస్ హయాంలో రూ.400 ఉన్న సిలిండర్ ధరను మోదీ రూ.1,200కు పెంచినందుకు భాజపాకు ఓటేయాలా? ఈ మట్టి నాది, గాలి నాది. ప్రజల కష్టం నాది అనుకుని మీ కష్టాలు తీరుస్తా. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే మహబూబ్‌నగర్‌లో 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రూ.500కు సిలిండర్ పథకాలను అమలు చేస్తాం. ఇంటికో ఉద్యోగమిస్తామని కేసీఆర్ ఇవ్వలేదు. తన కుటుంబసభ్యులకు పదవులు ఇచ్చుకున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలిచ్చి నిరుద్యోగుల కళ్లల్లో ఆనందం చూశాం.

**ముదిరాజ్ బిడ్డను మంత్రిని చేస్తా**

ఆగస్టు లోపు ముదిరాజ్ బిడ్డను రాష్ట్రంలో మంత్రిని చేస్తాం. మెదక్‌లో నీలం మధును, మహబూబ్‌నగర్‌లో వంశీచంద్‌ను గెలిపించండి.. రాష్ట్రంలో 14 ఎంపీ సీట్లలో కాంగ్రెస్‌నే గెలిపించండి. 10 శాతం జనాభా ఉన్న ముదిరాజ్‌లకు అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ ఒక్క టికెట్ కూడా ఇవ్వలేదు. బీసీ- డి గ్రూప్ నుంచి 'ఏ'కి ముదిరాజ్‌లను మార్చే రిజర్వేషన్ల కేసు సుప్రీంకోర్టులో ఉంది. కేసీఆర్ నిర్లక్ష్యం వల్లే కేసు పెండింగ్‌లో ఉంది. ముదిరాజ్‌లు ఆలోచించాలి. మెదక్‌లో నీలం మధుకు కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది. కేసీఆర్ మాత్రం వెంకట్రామిరెడ్డికి ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి. మీ తరఫున దిల్లీలో కొట్లాడేందుకు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి.

**ఇందిరమ్మ కమిటీలు నియమిస్తాం**

ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే



నారాయణపేట ఎత్తిపోతల పథకానికి నిధులు విడుదల చేశాం. కృష్ణా-వికారాబాద్ రైల్వే లైన్‌ని భారాస ప్రభుత్వం పదేళ్లు పక్కనపెడితే.. మేం రైల్వే అధికారుల్ని రప్పించి ముందుకు తీసుకెళుతున్నాం. నారాయణపేటకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఇచ్చే బాధ్యత నాది. లోక్‌సభ ఎన్నికలు కాగానే.. రెండు నెలల లోపే స్థానిక ఎన్నికలు వస్తాయి. వీటిని నిర్వహించి, పార్టీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత నాది. కష్టపడేవారికే అవకాశాలిస్తాం. కార్యకర్తల శ్రమ ఊరికే పోదు. ఇందిరమ్మ కమిటీల్లో వారిని నియమిస్తాం. మీ ద్వారా పేదలకు పథకాలు అమలు చేస్తాం. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ రెండు ఎంపీ సీట్లలో కాంగ్రెస్ గెలవాలి. కాంగ్రెస్ కార్యకర్తల కృషి, ప్రజల ఆశీర్వాదంతో ఉమ్మడి పాలమూరులో 14కు 12 అసెంబ్లీ సీట్లు సాధించి పార్టీ అధికారంలోకి వచ్చింది. కార్యకర్తల కృషి వల్లే నేను సీఎంను అయ్యా. కానీ కాంగ్రెస్, భాజపాలు కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నాయి. కాంగ్రెస్ కార్యకర్తలు పెంచిన చెట్టును నరికేందుకు దిల్లీ నుంచి ఒకరు, గజ్వేల్ ఫాంహౌస్ నుంచి ఒకరు బయల్దేరారు. మీరు పెంచిన చెట్టును కాపాడుకోవాలి. మీరు సిద్ధమేనా? కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాల్సిన సమయమిది. ఎమ్మెల్యే ఎన్నికలకు కంటే ఎక్కువ కష్టపడాలి. ఏమరుపాటుగా ఉంటే నష్టం'.. అంటూ పార్టీ శ్రేణులకు రేవంత్‌రెడ్డి ఉద్బోధించారు. ఈ సభలో అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పర్ణికారెడ్డి, వాకిటి శ్రీహరి, వీర్లపల్లి శంకర్, రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, గద్వాల జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, నారాయణపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి శివకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లిక్కర్ కేసులో కవితకు రిమాండ్ పొడిగింపు



**న్యూఢిల్లీ:** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవితకు మరో షాక్ తగిలింది. ఈ నెల 23 వరకు కవితకు రౌస్ అవెన్యూ జ్యుడీషియల్ కస్టడీ విధించింది. కోర్టులిక్కర్ స్కామ్ కేసులో కవితను మూడు రోజులు సీబీఐ కస్టడీకి అప్పగించారు. ఈ మూడు రోజుల కస్టడీ నేటితో ముగియడంతో.. ఆమెను రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా సీబీఐ తరఫు న్యాయవాదులు, కవిత తరఫున న్యాయవాదుల మధ్య వాదోపవాదనలు జరిగాయి. 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి ఇవ్వాలని సీబీఐ కోరింది. సాక్ష్యాలను కవిత ముందు పెట్టి విచారించామని.. విచారణకు ఆమె సహకరించలేదని సీబీఐ ఆరోపించింది. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. కవితను 9 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి అప్పగించింది. దీని ప్రకారం.. కవిత ఏప్రిల్ 23వ తేదీ వరకు జ్యుడీషియల్ కస్టడీలో ఉండనున్నారు. కోర్టులోకి వెళ్లే ముందు కవిత జై తెలంగాణ నినాదం చేశారు. వాదనల అనంతరం కోర్టు నుంచి బయటకు వచ్చిన ఆమె.. మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా తీవ్ర ఆరోపణలు చేశారు. ఇది సీబీఐ కస్టడీ కాదని.. బీజేపీ కస్టడీ అని ఆరోపించారు. బయట బీజేపీ వాళ్లు అడగిందే.. లోపల సీబీఐ అడుగుతోందన్నారు. రెండు నెలల నుంచి అడిగిన ప్రశ్నలే మళ్లీ మళ్లీ అడుగుతున్నారని, కొత్తగా ఏమీ లేదన్నారు కవిత. కాగా, కవిత ఏప్రిల్ 23వ తేదీ వరకు తీహార్ జైల్లో ఉండనున్నారు. శరత్ చంద్రారెడ్డి నుంచి తీసుకున్న రూ.14 కోట్ల వ్యవహారంపై కవితను ప్రశ్నించామని.. లేని భూమి ఉన్నట్టుగా చూపి అమ్మకానికి పాల్పడిన విషయంపై ఆమె ఎలాంటి సమాధానం ఇవ్వలేదన్నారు. ఉద్దేశపూర్వకంగా తప్పుదోవ పట్టించేలా కవిత సమాధానాలు చెప్పిందని చెప్పుకొచ్చారు. మాగుంట శ్రీనివాసులు రెడ్డి, గోరంట్ల బుచ్చిబాబు, శరత్ చంద్రారెడ్డి, విజయ్ నాయర్‌తో జరిగిన సమావేశాలపైనా ప్రశ్నించినట్లు తెలిపారు. అడిగిన ప్రశ్నలకు సూటిగా సరైన సమాధానాలు ఇవ్వకుండా తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్నారని వెల్లడించారు. ఆమె విచారణను, సాక్షులను ప్రభావితం చేయగలిగిన పలుకుబడి కలిగిన వ్యక్తి అని అన్నారు. కేసుకు సంబంధించిన ఆధారాలను ధ్వంసం చేయడంతో పాటు, చెరిపేసే అవకాశం ఉందన్నారు. కేసుకు సంబంధించి డిజిటల్ పరికరాలను, డాక్యుమెంట్లను పరిశీలించాల్సి ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో ఆమెకు 14 రోజుల పాటు జుడిషియల్ రిమాండ్ విధించాలని కోరుతున్నామని రిమాండ్ అప్లికేషన్‌లో సీబీఐ పేర్కొంది.

## అబద్ధాలు చెప్పి అధికారంలోకి కాంగ్రెస్

**నారాయణపేట:** మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 6 గ్యారంటీలు ఇస్తామని ప్రజలకు అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సోమవారం నాడు జిల్లాలోని కోస్గిలో పర్యటించారు. ఈ సందర్భంగా నేతలకు లోక్‌సభ ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎన్నికలకు సంబంధించి పలు కీలక అంశాలపై చర్చించారు. ఎన్నికల్లో గెలిచిన, ఓడిన ప్రజల కోసం బీఆర్ఎస్ పార్టీ పని చేస్తుందని తెలిపారు. 10 ఏళ్లు బీజేపీ అధికారంలో ఉందని.. ప్రజలకు ఏం చేసిందని ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లు అడుగుతుందని ప్రశ్నించారు. తెలంగాణకు మోదీ ప్రభుత్వం ఒక్క మెడికల్ కాలేజ్ , నర్సింగ్ కాలేజ్, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. వరికి రూ. 500 బోనస్ ఏమైందన్నారు. రైతు భరోసా కింద రూ.15 వేలు ఎక్కడని నిలదీశారు. గత కేసీఆర్ ప్రభుత్వం ప్రకటించిన పథకాలన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ చేసిందని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో అయిన పథకాలు వస్తున్నాయి అనుకున్నా కానీ ఇక్కడ కూడా రావట్లేదని అన్నారు. అందర్నీ మోసం చేసిన కాంగ్రెస్‌ని పార్లమెంట్ ఎన్నికల్లో తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. కొడంగల్‌లో ఫార్మా సిటీ కోసం హకీమ్‌పేట, పోలేపల్లి, రైతులకు చెందిన భూములను బలవంతంగా గుంజుకుంటున్నారని రైతులు తనకు లేఖ ఇచ్చారని తెలిపారు. రైతులు ఎవ్వరు కూడా బాధపడవద్దని... ఆ బాధిత రైతుల పక్షాన అవసరం అయితే అసెంబ్లీలో కొట్లాడుతానని ధైర్యం కల్పించారు. మహబూబ్ నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డిని ఎంపీగా గెలిపించాలని హరీశ్‌రావు కోరారు.

# ఎలక్టోరల్ బాండ్స్ పై ప్రతిపక్షాలు అసత్య ప్రచారం

**నల్లధనం కట్టడికే ఈ పథకం తీసుకున వచ్చాం**

**దేశ అభివృద్ధిపై నాకు ప్రత్యేక విజన్ ఉంది**

**ఇడి, సిబిఐ కేసుల్లో ఎలాంటి వివక్షా లేదు**

**వన్ నేషన్ వన్ ఎలక్షన్ కు కట్టుబడి ఉన్నాం**

**వార్తాసంస్థకు ఇంటర్వ్యూలో మోడీ స్పష్టీకరణ**

**న్యూఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికలకు ముందు రాజకీయంగా ప్రకంపనలు సృష్టించిన 'ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్' పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓ వార్తాసంస్థకు ఇచ్చిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో సూటిగా సమాధానమిచ్చారు. ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్‌పై ప్రతిపక్షాలు అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. ఎన్నికల్లో నల్లధనాన్ని అరికట్టేందుకు ఈ పథకాన్ని తాము తీసుకు

వచ్చామని, నిజాయితీగా అంగీకరించినప్పుడు వాళ్లు పశ్చాత్తాప పడతారని అన్నారు. ఎలక్టోరల్ బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఈ పథకాన్ని గత ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు కొట్టివేసింది. నిర్ణయాలు తీసుకోవడంలో లోటుపాట్లు ఉండవని నేను ఎప్పుడూ చెప్పలేదు. లోటుపాట్లు ఉంటే వాటిపై చర్చించి మెరుగుపరుచుకుంటాం. ఈ విషయంలోనూ మెరుగుపరచుకునేందుకు ఎంతో అవకాశం ఉంది. ఈరోజు దేశాన్ని నల్లధనం వైపు మనం నెట్టేశాం. ఇది పశ్చాత్తాపపడాల్సిన విషయం. నిజాయితీ వాళ్లు ఆలోచించినప్పుడు ప్రతి ఒక్కరూ పశ్చాత్తాప పడతారు' అని మోదీ ఈ ఇంటర్వ్యూలో తన అభిప్రాయాన్ని స్పష్టంచేశారు. ఎలక్టోరల్ బాండ్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన సంచలన తీర్పును విపక్ష పార్టీలు, పౌర సమాజం కార్యకర్తలు స్వాగతించారు. ఈ పథకం కింద అత్యధికంగా నిధులు అందుకున్న పార్టీలో బీజేపీ మొదటి స్థానంలో ఉందని విశ్లేషణలు వెలువడ్డాయి. ఈ స్కీమ్ ద్వారా బీజేపీ అవినీతికి పాల్పడి అత్యధిక విరాళాలు అందుకుందని విపక్ష 'ఇండియా' కూటమి ఆరోపించగా, కేంద్రం పారదర్శకంగానే స్కీమ్ ప్రవేశపెట్టిందని, తమ కంటే విపక్ష కూటమికి వచ్చిన విరాళాలే ఎక్కువని బీజేపీ స్పష్టం చేసింది. లోక్‌సభ ఎన్నికలవేళ అనేక కీలకాంశాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 'తన ఇంటర్వ్యూలో సమాధానాలు ఇచ్చారు. ఈడీ దాడులు, ఎలక్టోరల్ బాండ్లు, ఒకే దేశం ఒకే ఎన్నికలు, కాంగ్రెస్ మేనిఫెస్టో, సనాతన ధర్మంపై వ్యతిరేక వ్యాఖ్యలు సహా పలు ప్రశ్నలకు మోదీ సూటిగా సమాధానం చెప్పారు. .అభివృద్ధిపై నాకు చాలా పెద్ద ప్లాన్స్ ఉన్నాయి. నా నిర్ణయాలు ఎవరినో భయపట్టేందుకో, తగ్గించేందుకో కాదు. దేశ సర్వతోముఖాభివృద్ధికి సంబంధించినవి. మూడో టర్మ్‌లో దేశ అభివృద్ధిని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లడం నా లక్ష్యం. అన్నారు. విజన్ 2047 అనేది కేవలం మోదీ విజన్ కాదు. దీని యాజమాన్య హక్కులు ఈ దేశానివే. ఇందుకోసం ఒక్క క్షణం కూడా నేను వృథా చేయదలచుకోలేదు. ఈడీ కేసులపై..బీజేపీ ప్రభుత్వం జైళ్లకు పంపుతోందంటూ విపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో పసలేదు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రిజిస్టర్ చేసిన కేసుల్లో రాజకీయాలతో సంబంధం లేని వ్యక్తులు, సంస్థలే గరిష్టంగా ఉన్నాయి. విపక్ష నేతలు ఎందరు జైలులో ఉన్నారు? ఎవరూ నాతో చెప్పలేదు కూడా. ఇదే విపక్ష నేత అక్కడ్నించే తమ ప్రభుత్వాన్ని నడపుతున్నారు. పాపభయం అనేది ఒకటుంది. నిజాయితీ పరులైతే భయం ఎందుకు? వాళ్లు మా హోం మంత్రిని నేను సీఎంగా ఉన్నప్పుడు జైలులో పెట్టారు. ఈడీ కేసుల్లో కేవలం 3 శాతం మందే రాజకీయ నాయకులు ఉన్నారు. తక్కిన 97 శాత కేసులకు రాజకీయాలకు సంబంధం లేదు. డ్రగ్స్ మాఫియా, అవినీతితో ప్రమేయం ఉన్న అధికారులు, బినామీ ఆస్తులు పోగుచేస్తున్న అధికారులు ఇందులో ఉన్నారు. వారిని జైలుకు పంపాం. చట్టాలపై..ఏజెన్సీలను ప్రభావితం చేస్తున్నట్టు కొందరు చెబుతున్న వాటిలో ఒక్క చట్టం కూడా మా ప్రభుత్వం తీసుకురాలేదు. ఎన్నికల కమిషన్ సంస్కరణలు మాత్రం మా ప్రభుత్వం తెచ్చింది. ఒక ఫ్యామిలీకి సన్నిహితంగా ఉండే వారినే ఎన్నికల కమిషనర్లుగా చేసి, ఆ తర్వాత రాజ్యసభ సీట్లు, మంత్రి పదవులు ఇచ్చారు. మేము (బీజేపీ) ఆ స్థాయి పనులు చేయలేదన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నికలు దీనికి మేము కట్టుబడి ఉన్నాం. పార్లమెంటులో కూడా దీనిపై మాట్లాడాం. కమిటీ ఏర్పాటు చేశాం. కమిటీ నివేదిక కూడా ఇచ్చింది. కమిటీకి చాలామంది ప్రజలు తమ సూచనలు, సలహాలు ఇచ్చారు. కమిటీకి చాలా పాజిటివ్‌గా, సరికొత్త సూచనలతో స్పందనలు వచ్చాయి. నివేదికను అమలు చేస్తే దేశానికి ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఎలక్టోరల్ బాండ్ల పథకంపై.. ఎలక్టోరల్ బాండ్ల పథకంపై విపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయి. ఎన్నికల్లో నల్లధనానికి ముకుతాడు వేసేందుకే ఈ పథకం తెచ్చాం. దర్యాప్తు సంస్థల చర్యలు తీసుకున్న తర్వాత 16 కంపెనీలు డొనేషన్లు ఇస్తే, దాంట్లో 37 శాతం మాత్రమే బీజేపీకి వచ్చాయి.

63 శాతం విపక్ష పార్టీలకు వచ్చాయి. ఎన్నికల బాండ్లు లేకపోతే అధికారం కోసం డబ్బులు ఎక్కడి నుంచి వస్తాయి, ఎక్కడకు వెళ్లాలనే ఆలోచనే వస్తుంది. ఎలక్టోరల్ బాండ్స్ సక్సెస్ స్టోరీ వెనుక ఇంత కథ ఉంది. నిర్ణయాలు తీసుకునేటప్పుడు లోటుపాట్లు ఉండవని నేను ఎప్పుడూ చెప్పలేదు. వాటిని సవరించుకుని, మెరుగుపరుచుకుని వెళ్లాలి. ఇందుకు అవకాశాలు కూడా మెండుగా ఉన్నాయి.

రాహుల్ గాంధీపై..విమర్శలు చేస్తూ దురదృష్టకరం ఏమిటంటే ఏ మాటకూ కట్టుబడి ఉండటం కానీ, బాధ్యతగా వ్యవహరించడం కానీ కనిపించదు. ఒక నాయకుడి పాత వీడియోలు చూస్తే ఆయన ప్రతీ ఆలోచన పరస్పర విరుద్ధంగా కనిపిస్తుంది. దేశంలోని పేదరికాన్ని క్షణాల్లో నిర్మూలిస్తామని ఆయన చెబుతారు. 5-6 దశాబ్దాలు పాలించే అవకాశం వారికి వచ్చింది. జనం కూడా ఆ నాయకుడి మాటలపై లోతుగా ఆలోచిస్తున్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో గురించి మాట్లాడుతూ ..-దేశంలోని యువ ఓటర్ల ఆకాంక్షలను ప్రతిబింబించడంలో వారి మేనిఫెస్టో విఫలమైంది. ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చేలా ఉంది. సూటిగా చెప్పాలంటే మొదటి సారి ఓటు హక్కు వినియోగించుకునే యువకుల ఆకాంక్షలను బుగ్గిపాలు చేస్తుంది. 25 ఏళ్ల లోపు వారికి చాలా పెద్దనష్టమే జరుగుతుంది. వారి భవిష్యత్తును నాశనం చేస్తుందన్నారు. సనాతన ధర్మంపై విషం జల్లుతున్న వారిపై (డీఎంకే) కాంగ్రెస్ ఎత్తుకు పొత్తు పెట్టుకుంటోందో వారినే అగడండి. కాంగ్రెస్ మైండ్‌సెట్ ఏమిటి? ఇది దేశ ప్రజలను సైతం కలవరపెడుతోంది. డీఎంకే బహుశా విద్వేషంతోనే పుట్టిన పార్టీ కావచ్చు. అయితే ఇక్కడ ప్రశ్న అదికాదు. కాంగ్రెస్ లాంటి పార్టీ తమ బేసిక్ క్యారెక్టర్‌ను కోల్పోయిందా అన్నదే ప్రధాన ప్రశ్న.-ఇండియా భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశం. గ్రామాల్లో అత్యధిక రామాలయాలు కలిగిన రాష్ట్రం ఇండియాలో ఏదైనా ఉందంటే అది తమిళనాడు.

# అధికారంలోకి రాగానే ఉద్యోగాల కల్పన

**మెగా డిఎస్సీతో పాటు**

**కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ**

**జగన్ విధ్వంస పాలనతో**

**వెనకబడ్డ ఆంధ్రప్రదేశ్**

**సలహారులతో రాష్ట్ర ఖజానా లూటీ**

**రాజాం సభలో విమర్శలు**

**గుప్పించిన చంద్రబాబు**



**విజయనగరం:** నిరుద్యోగులకు తక్షణమే ఉద్యోగాలు కల్పించేలా ప్రణాళిక రూపొందించామని టిడిపి అధినేత చంద్రబాబు అన్నారు. అదికారంలోకి రాగానే తొలుత చేపట్టే పని అదేనిన అన్నారు. మహిళలను ఆదుకునేందుకు కూడా తక్షణ కార్యాచరణ చేస్తామని అన్నారు. జగన్ హయాంలో విద్యుత్, నిత్యావసర ధరలు విపరీతంగా పెంచడంతో సామాన్యులు బతకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టులను వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని తెదేపా అధినేత చంద్రబాబు విమర్శించారు. సలహాదారుల పేరుతో ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. వారికి ఇచ్చే డబ్బుతో ప్రాజెక్టులు పూర్తి చేయవచ్చన్నారు. విజయనగరం జిల్లా రాజాంలో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. టీడీపీ అధికారంలోకి రాగానే 25వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేస్తాం. మెగా డీఎస్సీ ద్వారా టీచర్ ఉద్యోగాలు భర్తీ చేస్తాం. అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు రూ.25 వేలు ఇస్తాం. వెనుకబడిన వర్గాలకు 50 ఏళ్లకే పింఛన్' అని చంద్రబాబు కీలక ప్రకటనలే చేశారు. 'ఉత్తరాంధ్రలో 35 సీట్లు గెలుస్తాం. టీడీపీ సభలకు ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారు. జగన్... జే..గన్ రెడ్డి. జగన్ అబద్దాలు అద్భుతంగా చెబుతాడు. జగన్ అబద్దాలు చెప్పడంలో పీహెచ్‌డీ చేశారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని గాలికి వదిలేశారు. జగన్ అంతా రివర్స్ పాలనే. జగన్ పాలనలో ఏపీ భ్రష్టు పట్టిపోయింది. జగన్ ఒక మానసిక రోగి' అని చంద్రబాబు ఆరోపించారు. 'జగన్‌రెడ్డిది విధ్వంస రాజ్యం. వైసీపీ పాలనలో ఉత్తరాంధ్ర కబ్జాలతో విలవిలలాడింది. నేను విశాఖను వాణిజ్య రాజధాని చేశాను. డ్రగ్స్, గంజాయి రాజధానిగా జగన్ మార్చాడు. జగన్‌కు విశాఖ మీద ప్రేమ లేదు.. ఇక్కడ సంపద మీదే ప్రేమ. ఉత్తరాంధ్రపై విజయసాయి, సుబ్బారెడ్డి పెత్తనం ఏంటి?. నేను రాష్ట్రంలో సంపద సృష్టించాను.. జగన్ మాత్రం తన ఇంటికి సంపద పెంచుకున్నాడు. జగన్ చెప్పేని అబద్దాలు.. చేసేవి మోసాలు. గులకరాయి పేరుతో జగన్ డ్రామాలు ఆడుతున్నారు. చేసిన నేరాలను ఇతరులపై తోయడంలో జగన్ దిట్ట' అని జగన్‌పై తీవ్ర స్థాయిలో చంద్రబాబు ధ్వజమెత్తారు. తారకరామతీర్థ సాగర్‌కు రూ.280 కోట్లు, తోటపల్లి ప్రాజెక్టుకు రూ.237 కోట్లు, వంశధార ఫేజ్-2కు రూ.420 కోట్లు, నాగావళి-వంశధార లింక్‌కు రూ.145 కోట్లు ఖర్చు పెట్టామని గుర్తు చేశారు. సీఎం జగన్ చెప్పేవన్నీ అబద్దాలనీ, చేసేవన్నీ మోసాలని ధ్వజమెత్తారు. తెదేపా అధికారంలో ఉంటే 2020లోనే భోగాపురం విమానాశ్రయం పూర్తయి ఉండేదన్నారు. ఏడాదిన్నరలోగా ఎయిర్‌పోర్టు నిర్మాణాన్ని పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. రివర్స్ టెండరింగ్ పేరుతో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సేకరించిన భూముల్లో గొడవ పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ' గిరిజన వర్సిటీ విషయంలోనూ రివర్స్ టెండరింగ్ చేశారు. మా హయాంలో భావనపాడు పోర్టుకు టెండర్లు పిలిచా. మేం చేపట్టిన పనులు కొనసాగితే రాష్ట్రం అభివృద్ధి చెందేది. విశాఖలో వైకాపా నేతలు భూ కబ్జాలు చేశారు. మేం విశాఖను వాణిజ్య రాజధాని చేశాం. కానీ, వైకాపా ప్రభుత్వం విశాఖను గంజాయి, డ్రగ్స్‌కు రాజధాని చేసింది. ఇక్కడికి అదానీ డేటా సెంటర్, లులు, ఫ్రాంక్లిన్ టెంపుల్‌టన్ తెచ్చాను. ఎంతో కష్టపడి మెడ్‌టెక్ పార్కు తెచ్చా. వైకాపా ప్రభుత్వం వచ్చాక వాటన్నింటినీ తరిమేసింది. ఎవరి వల్ల అభివృద్ధి జరుగుతుందో ప్రజలు బేరీజు వేసుకోవాలి. జగన్‌కు విశాఖ నగరంపై ప్రేమ లేదు.. ఆస్తుల మీదే ప్రేమ. విశాఖలో విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి పెత్తనం ఏంటి?' అని చంద్రబాబు ప్రశ్నించారు. పేద ప్రజల బాగు కోసమే నా ఆవేదన. నా బాధ. జగన్ వచ్చాక ఎస్సీలు, ఎస్టీలకు అన్యాయం జరిగింది. నాపై తప్పుడు కేసులు పెట్టారు.. వేధించారు. రాళ్ల దాడి కూడా చేస్తున్నారు. నేను అరెస్టయ్యాననే బెంగతో 203 మంది ప్రాణాలు వదిలారు. ఆ కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి ధైర్యం చెప్పారు. ప్రజల కోసం పని చేస్తున్న వ్యక్తి పవన్ కల్యాణ్. మోదీ మూడోసారి ప్రధాని అవుతారు. అందరం కలిసి రాష్ట్రానికి మళ్లీ పూర్వ వైభవం తీసుకొస్తాం. నా అనుభవం ఉపయోగించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తా. సంపద సృష్టించాలి.. వచ్చిన ఆదాయాన్ని సంక్షేమానికి ఖర్చు పెట్టాలి. వైకాపా పాలనలో ప్రజల ఆదాయం తగ్గింది. ఖర్చులు పెరిగాయి. కూటమి ప్రభుత్వం వస్తేనే యువతకు ఉద్యోగాలు వస్తాయి. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ వేస్తా. డ్వాక్రా సంఘాల మహిళలను లక్షాధికారులను చేస్తా' అని చంద్రబాబు అన్నారు.

# మత్తు పదార్థాలు నిరోధానికి కలిసికట్టుగా కృషి.

## - అదనపు కలెక్టర్ అంకిత్.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, ఏప్రిల్ 15 :**



సమాజానికి పెను సవాలుగా మారిన మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు నిరోధానికి సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై సమావేశంలో చర్చించి, వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు అధికారులు సమన్వయంతో మరింత గట్టిగా పని చేయాలని అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై గట్టి నిఘా పెడుతూ, వాటిని పూర్తి స్థాయిలో అరికట్టేందుకు అంకితభావంతో కృషి చేయాలని హితవు పలికారు. ముఖ్యంగా రోడ్డు, రైలు మార్గాల ద్వారా వీటిని రవాణా చేసే అవకాశాలు ఉన్నందున ఆర్టీసీ, రైల్వే అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని, తనిఖీ కేంద్రాల వద్ద గట్టి నిఘా ఉంచాలని అన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు ఎక్కడి నుండి జిల్లాకు చేరుతున్నాయి, ఏయే ప్రాంతాల్లో ఎవరు వీటిని విక్రయిస్తున్నారు, ఏ ప్రాంతాలకు జిల్లా మీదుగా రవాణా జరుగుతోంది, స్థానికంగా ఎక్కడైనా గంజాయిని అంతర పంటగా సాగు చేస్తున్నారా అనే వివరాలకు పక్కాగా గుర్తిస్తూ, వాటి మూలాలను అడ్డుకోగలిగితే చాలా వరకు మత్తు పదార్థాలు వినియోగాన్ని నియంత్రించవచ్చని సూచించారు. కల్తీ కల్లు తయారీ కోసం వినియోగించే అల్ప్రాజోలం నిల్వల గురించి ఆరా తీసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ దిశగా, పోలీస్, ఎక్సయిజ్, రవాణా తదితర శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని అదనపు కలెక్టర్ హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు డీ.సీ.పీ కోటేశ్వర్ రావు, ఎక్సయిజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ సుదర్శన్, వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్, అటవీ, రవాణా, వాణిజ్య పన్నులు, ఔషధ నియంత్రణ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల సన్నద్ధతపై కలెక్టర్ సమీక్ష.

## - అధికారులకు దిశా నిర్దేశం.



**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, ఏప్రిల్ 15**

నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నద్ధతపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం సాయంత్రం నిజామాబాద్ లోక్ సభ సెగ్మెంట్ పరిధిలోని నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాల్కొండ, జగిత్యాల, కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గాల సహాయ రిటర్నింగ్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెల 18 న విడుదల కానుండగా, ఆ రోజు నుండే నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం అవుతుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పక్కాగా పరిశీలించుకోవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా చేపట్టిన చర్యల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షిస్తూ, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సౌకర్యాల కల్పన, ఎన్నికల నిర్వహణ కోసం నియమించబడిన సిబ్బందికి శిక్షణ తరగతులు, తనిఖీ బృందాలు, చెక్ పోస్టులు, భద్రతాపరమైన చర్యలు, ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్న నగదు, మద్యం నిల్వలు, ఇతర విలువైన వస్తువులు తదితర అంశాలపై క్షుణ్ణంగా సమీక్షించారు. ఎక్కడ కూడా, ఏ దశలోనూ తప్పిదాలకు తావు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ పకడ్బందీగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ఈ.సీ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ విషయంలో ఏవైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, స్వీప్ అధికారి సురేష్ కుమార్, ఆర్డీఓలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# కామారెడ్డి బల్దియా హస్తగతం.

## - చైర్ పర్సన్ గా గడ్డం ఇందుప్రియా.

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, ఏప్రిల్ 15:**





కామారెడ్డి బల్దియా పీఠం ఎట్టకేలకు హస్తగతమైంది. అందరూ అనుకున్నట్టుగానే కాంగ్రెస్ అభ్యర్థి చైర్మన్ పీఠాన్ని అధిరోహించారు. గత నెలలో అవిశ్వాస తీర్మానం తర్వాత మున్సిపాలిటీలో రకరకాల ఊహాగానాలు వినిపించాయి. కాంగ్రెస్ కౌన్సిలర్లలో గ్రూపులు మొదలయ్యాయని ప్రచారం సాగింది. దాంతో కౌన్సిలర్లు చేజారకుండా చైర్మన్ ఎన్నిక వరకు క్యాంపుకు తరలించింది కాంగ్రెస్ పార్టీ.
సోమవారం మున్సిపల్ కార్యాలయానికి 29 మంది కౌన్సిలర్లు చేరుకున్నారు. ఆర్డీఓ రఘునాథ్ రావు అధ్యక్షతన నూతన చైర్ పర్సన్ కొరకు జరిగిన మున్సిపల్ ప్రత్యేక సమావేశంలో 14వ వార్డుకు చెందిన ఇందు ప్రియ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కామారెడ్డి పట్టణంలో 49 మున్సిపల్ వార్డులు, ఒక ఎక్స్-అఫిషియో సభ్యులైన ఎమ్మెల్యేతో కలిపి మొత్తం 50 మంది సభ్యులకు గాను కోరంకు 26 మంది సభ్యులు కావలసి ఉండగా 28 మంది కౌన్సిలర్లు హాజరయ్యారని ఆర్డీఓ తెలిపారు.

**సీల్డ్ కవర్ ప్రతిపాదనకు ఏకగ్రీవ ఆమోదం:**

జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ నుండి సీల్డ్ కవర్లో గడ్డం ఇందు ప్రియ పేరు రాగా 48 వ వార్డు కౌన్సిలర్ సయ్యద్ అన్వర్ అహ్మద్, 38 వ వార్డు కౌన్సిలర్ చాట్ల రాజేశ్వర్లు చైర్ పర్సన్ గా ఇందుప్రియ పేరును ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. కాగా 28 మంది కౌన్సిలర్లలో ఎవరైనా తటస్థంగా ఉన్నారా అని మరోమారు చేతులెత్తవలసినదిగా కోరగా అందరు ఇందు ప్రియ పేరును ఆమోదిస్తూ చేతులెత్తారు.
అనంతరం కౌన్సిలర్లు ఏకగ్రీవంగా తీర్మానిస్తూ సంతకాలు చేశారు. దాంతో గడ్డం ఇందుప్రియ మునిసిపల్ చైర్ పర్సన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆర్డిఓ ప్రకటిస్తూ డిక్లరేషన్ ఇచ్చిన అనంతరం ప్రమాణ స్వీకారం చేయించారు.
మొన్నటివరకు మున్సిపల్ చైర్మన్ గా ఉరుదొండ వనిత, గడ్డం ఇందుప్రియ పేర్లు బలంగా వినిపించాయి. ఇద్దరిలో ఎవరికో ఒకరికి చైర్మన్ పదవి వస్తుందని ఎక్కువగా ఉరుదొండ వనితకే మొగ్గ చూపుతున్నట్టుగా ఎన్నిక సమయం వరకు ప్రచారం సాగింది. చైర్మన్ ఎన్నిక వరకు కూడా సీల్డ్ కవర్లో ఎవరి పేరు ఉందో తెలియదని కౌన్సిలర్లు పేర్కొనడం గమనార్హం. అయితే చైర్మన్ పదవి రాకపోవడంతో ఉరుదొండ వనిత కాస్త నిరాశగా మున్సిపల్ నుంచి వెళ్లిపోయినట్టుగా తెలుస్తోంది. నూతన చైర్మన్ గా ఎన్నికైన గడ్డం ఇందుప్రియకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. తనపై నమ్మకంతో చైర్మన్ గా అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ ఆలీకి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారం దిశగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కౌన్సిలర్ల సహకారంతో ముందుకు వెళ్తానని తెలిపారు.



# క్రికెట్ బెట్టింగ్ స్థావరాలపై పోలీసుల దాడి

## ఇద్దరి అరెస్ట్..2కోట్లకు పైగా నగదు స్వాధీనం


హైదరాబాద్: ఆన్ లైన్ బెట్టింగ్ స్థావరాలపై పోలీసులు దాడి చేశారు. సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు . శంషాబాద్, బాలానగర్, మాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు సంయుక్తంగా చేసిన ఈ ఆపరేషన్‌లో భారీగా నగదు, అధునాతన పరికరాలు గుర్తించి సీజ్ చేశారు. క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్టు పక్కా సమాచారం రావడంతో రైడ్ చేయగా ఘటనా స్థలంలో 15 మందిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారివద్ద రూ. 2 కోట్ల 41 లక్షల నగదును గుర్తించి సీజ్ చేశారు. బెట్టింగ్ డబ్బులు మొత్తం 57 బ్యాంక్ ఖాతాల్లో డిపాజిట్ అవుతున్నట్టుగా గుర్తించారు. అకౌంట్లలో రూ. 2 కోట్లు ఉన్నట్లు గుర్తించి డబ్బు విత్ డ్రా కానివ్వకుండా ఖాతాలను ఫ్రీజ్ చేయించారు. మొత్తం రూ. 3.29 కోట్ల రూపాయల విలువ చేసే సొత్తు స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. ఈ కేసులో ఏ1గా నరసరావుపేటకు చెందిన రామాంజనేయులని చెప్పారు. బెట్టింగ్ నిర్వహణ కోసం అధునాతన పరికరాలు ఉపయోగించినట్టు గుర్తించామని తెలిపారు. ద్వారా నెల రోజుల్లో రూ.1.50 కోట్లు పెట్టుబడి పెట్టారని విచారణలో తెలిసిందని పోలీసులు తెలిపారు. ఈ మొత్తం ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని చెప్పారు. వారి వెనక ఎవరైనా ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు చేస్తామని సైబరాబాద్ పోలీసులు తెలిపారు.

# 25 నుండి ఓపెన్ స్కూల్ పరీక్షలు.

## - పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశం.

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, ఏప్రిల్ 15:**





Annexure to Proc.Rc.No.27/D1/TOSS/APRIL/MAY-2024. Dt: 15.03.2024.
TELANGANA OPEN SCHOOL SOCIETY, HYDERABAD
SSC & INTERMEDIATE (TOSS) PUBLIC EXAMINATIONS, APRIL/MAY, 2024
TIME TABLE

| DAY NO. | DATE | INTERMEDIATE: FORENOON SESSION 9.00 A.M. to 12.00 NOON — SUBJECT & PAPER CODE | INTERMEDIATE: AFTERNOON SESSION 2.30 P.M. to 5.30 P.M. — SUBJECT & PAPER CODE | SSC: FORENOON SESSION 9.00 A.M. to 12.00 NOON — SUBJECT & PAPER CODE | SSC: AFTERNOON SESSION 2.30 P.M. to 5.30 P.M. — SUBJECT & PAPER CODE |
|---|---|---|---|---|---|
| 1 | 25.04.2024 Thursday | Telugu(303), Urdu(306), Hindi(301) | Arabic (310) | Telugu (203), Kannada (208), Tamil (237), Marathi (204) | Psychology (222) |
| 2 | 26.04.2024 Friday | English (302) | Sociology (330) | English (202) | Indian Culture & Heritage (223) |
| 3 | 27.04.2024 Saturday | Political Science(317) | Chemistry (313) Painting(332) | Mathematics (211) | Business Studies (215) |
| 4 | 29.04.2024 Monday | Commerce/Business Studies (319) | Physics (312) Psychology (328) | Science & Technology (212) | Hindi (201) |
| 5 | 30.04.2024 Tuesday | History (315) | Mathematics (311) Geography(316) | Social Studies (213) | Urdu (206) |
| 6 | 01.05.2024 Wednesday | Economics (318), Mass Communication(335) | Biology (314) Accountancy (320), Home Science (321) | Economics (214) | Home Science (216) |
| 7 | 02.05.2024 Thursday | All Vocational Subjects (Theory) | | All Vocational Subjects: Theory-9.00 A.M. to 11.00 A.M.; PSTT -9.00 A.M. To 12.00 NOON | All Vocational Subjects : Practicals -2.30 P.M. to 5.30 P.M.; PSTT- 2.30 P.M. to 4.30 P.M. |

Practical Examinations in General & Vocational Subjects of Intermediate (TOSS) Public Examinations, April/May -2024 from 03.05.2024 to 10.05.2024 (8 days including Sundays)

Sd/P V SRIHARI
DIRECTOR, TOSS

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఈ నెల 25 నుండి మే 2 వరకు నిర్వహించే పదవ తరగతి , ఇంటర్మీడియట్ పరిక్షలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షిస్తూ ఇటీవల నిర్వహించిన పదవ తరగతి, ఇంటర్ పరీక్షల మాదిరే అందరు అధికారులు పకడ్బందీగా సమన్వయంతో పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉదయం 9.00 గంటల నుండి 12 .00 గంటల వరకు, మధ్యాన్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు సెషన్ లలో పరీక్షలు జరుగుతాయని అన్నారు. జిల్లాలో పదవ తరగతికి సంబంధించి 923 మంది విద్యార్థులు , ఇంటర్మీడియట్ కు సంబంధించి 1,444 మంది విద్యార్థులు ఓపెన్ పరీక్షలు రాయనున్నారని అన్నారు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి (5) పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అందులో రెండు కేంద్రాలు బాన్సువాడ, ఒక కేంద్రం యెల్లారెడ్డి , మరో రెండు కేంద్రాలు కామారెడ్డి లో ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ పరీక్షలకు (6) పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అందులో బాన్సువాడ లో ఒకటి, ఎలారెడ్డి లో రెండు కాగా మిగతా నాలుగు కేంద్రాలను కామారెడ్డి లో ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఇంటర్మీడియట్ సైన్స్ కు సంబంధించి ప్రాక్టికల్స్ మే 3 నుండి 10 వరకు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా, మంచినీరు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. పోలీస్ బందోబస్తు తో ప్రశ్నాపత్రాలను పరీక్షా కేంద్రాలకు పంపిణీ చేయాలనీ, కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలనీ, జిరాక్స్ కేంద్రాలను మూసివేయించాలని అన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఆర్.టి.సి. అధికారులు షెడ్యూల్ ప్రకారం బస్సులు నడపాలని, పరీక్ష నిర్వహణ అనంతరం సమాధానపత్రాలను సీల్ చేసి పోస్టల్ ద్వారా తరలించే ప్రక్రియ పకడ్బందిగా చెపట్టాలని ఆదేశించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించుటకు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, సిట్టింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి సమయానికి చేరుకోవాలని, మొబైల్స్, ఎలక్ట్రానిక్ గాడ్జెస్ అనుమతి లేదని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశా ఖాధికారి రాజు, ప్రభుత్వ పరీక్షల సహాయ కమీషనర్ లింగం, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం, డిపో మేనేజర్ ఇందిర, తపాలా, పొలిసు, రెవిన్యూ, ఎలెక్ట్రిసిటి, వైద్య ఆరోగ్య శాఖల నుండి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ చెప్పేవి అబద్ధాలు.. చేసేవి మోసాలు

**రాజాం:** ఉత్తరాంధ్ర ప్రాజెక్టులను వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని తెదేపా అధినేత చంద్రబాబు విమర్శించారు. సలహాదారుల పేరుతో ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. వారికి ఇచ్చే డబ్బుతో ప్రాజెక్టులు పూర్తి చేయవచ్చన్నారు. విజయనగరం జిల్లా రాజాంలో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. తారకరామతీర్థ సాగర్‌కు రూ.280 కోట్లు, తోటపల్లి ప్రాజెక్టుకు రూ.237 కోట్లు, వంశధార ఫేజ్-2కు రూ.420 కోట్లు, నాగావళి-వంశధార లింక్‌కు రూ.145 కోట్లు ఖర్చు పెట్టామని గుర్తు చేశారు. సీఎం జగన్ చెప్పేవన్నీ అబద్ధాలనీ, చేసేవన్నీ మోసాలని ధ్వజమెత్తారు.తెదేపా అధికారంలో ఉంటే 2020లోనే భోగాపురం విమానాశ్రయం పూర్తయి ఉండేదన్నారు. ఏడాదిన్నరలోగా ఎయిర్‌పోర్టు నిర్మాణాన్ని పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. రివర్స్ టెండరింగ్ పేరుతో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సేకరించిన భూముల్లో గొడవ పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. “ గిరిజన వర్సిటీ విషయంలోనూ రివర్స్ టెండరింగ్ చేశారు. మా హయాంలో భావనపాడు పోర్టుకు టెండర్లు పిలిచా. మేం చేపట్టిన పనులు కొనసాగితే రాష్ట్రం అభివృద్ధి చెందేది. విశాఖలో వైకాపా నేతలు భూ కబ్జాలు చేశారు. మేం విశాఖను వాణిజ్య రాజధాని చేశాం. కానీ, వైకాపా ప్రభుత్వం విశాఖను గంజాయి, డ్రగ్స్‌కు రాజధాని చేసింది. ఇక్కడికి అదానీ డేటా సెంటర్, లులు, ఫ్రాంక్లిన్ టెంపుల్‌టన్ తెచ్చాను. ఎంతో కష్టపడి మెడ్‌టెక్ పార్కు తెచ్చా. వైకాపా ప్రభుత్వం వచ్చాక వాటన్నింటినీ తరిమేసింది. ఎవరి వల్ల అభివృద్ధి జరుగుతుందో ప్రజలు బేరీజు వేసుకోవాలి. జగన్‌కు విశాఖ నగరంపై ప్రేమ లేదు.. ఆస్తుల మీదే ప్రేమ. విశాఖలో విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి పెత్తనం ఏంటి?” అని చంద్రబాబు ప్రశ్నించారు.పేద ప్రజల బాగు కోసమే నా ఆవేదన. నా బాధ. జగన్ వచ్చాక ఎస్సీలు, ఎస్టీలకు అన్యాయం జరిగింది. నాపై తప్పుడు కేసులు పెట్టారు.. వేధించారు.

# రాశి ఖన్నా.. గ్లామర్ హీటుతో మైండ్ బ్లాక్!



చూడగానే అందమైన చిరునవ్వుతో ఆకట్టుకునే అతి కొద్దిమంది హీరోయిన్స్ లలో రాశిఖన్నా కూడా టాప్ లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు. ఈ బ్యూటీ ఇప్పటివరకు చాలా సినిమాలు చేసింది కానీ బాక్సాఫీస్ వద్ద హై రేంజ్ లో అయితే ఒక సాలిడ్ సక్సెస్ అందుకోలేకపోయింది. నటిగా మంచి గ్లామరస్ బ్యూటీగా అమ్మడు ఎప్పటికప్పుడు తనలోని టాలెంట్ ను బయట పెడుతూనే ఉంది.మొదటి సినిమా ఊహలు గుసగుసలాడే సినిమాతోనే డీసెంట్ సక్సెస్ అందుకుంది ఈ బ్యూటీ. గ్లామరస్ రోల్స్ అంతగా చేయకపోవచ్చు అనేలా కనిపించింది కానీ ఆ తర్వాత అమ్మడు తనలోని అసలైన స్టైల్ ను బయటపెట్టడంతో ఫ్యాన్స్ ఒక్కసారిగా షాక్ అయ్యారు. టాప్ గ్లామరస్ బ్యూటీలకు కూడా పోటీ ఇచ్చే విధంగా కొన్ని సినిమాలలో హీటెక్కిచే సన్నివేశాలలో కూడా కనిపించింది.మంచి క్యారెక్టర్ దొరికితే ప్రయోగాత్మకమైన పాత్రలు చేసేందుకు కూడా సిద్ధమే అని గ్లామర్ రోల్స్ రూల్స్ చేయడానికి ఏమాత్రం వెనుకడుగు వేయను అని చెప్పకనే చెప్పేసింది. ఇక ఆమె నుంచి సినిమాలు వస్తున్నా రాకపోయినా కూడా సోషల్ మీడియాలో మాత్రం ఎప్పటికప్పుడు తన గ్లామర్ తో ఫాలోవర్స్ ను పెంచుకుంటూనే ఉంది. రీసెంట్ గా ఆమె స్టైలిష్ అవతార్ లో డిఫరెంట్ గా దర్శనమిచ్చింది.ఆ ఫోటోలో అమ్మడు తన లుక్కుతోనే మెస్మరైజ్ చేసింది. ఎద అందాలతో కూడా ఓ వర్గం వారిని ఎంతగానో ఆకట్టుకుంది. రాశి కన్నా ఒకవైపు డ్రెస్సింగ్ స్టైల్ తో ఆకట్టుకుంటూనే మరొకవైపు తన చూపులతో కూడా మరింత హైలెట్ గా నిలుస్తుంది. ఈ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. రాశి కన్నా ఎలా కనిపించిన అందంగానే ఉంటుంది అంటూ ఆమె ఫాలోవర్స్ పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు.ఇక ఈ బ్యూటీ సినిమాల విషయానికి వస్తే చివరగా తెలుగులో అయితే నాగచైతన్యతో థాంక్యూ సినిమాలో కనిపించింది. ఆ తర్వాత తమిళ హిందీ సినిమాలతో కూడా బిజీ అయిపోయింది. ప్రస్తుతం తమిళంలో అరన్మనై 4 అనే సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా సక్సెస్ అయితే మళ్లీ సౌత్ లో అవకాశాలు పెరిగే ఛాన్స్ ఉంది. అలాగే హిందీలో కూడా ఒక రెండు ప్రాజెక్టులు షూటింగ్ దశలో ఉన్నాయి. వీటితోపాటు ఒక వెబ్ సిరీస్ కూడా చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. మరి రాబోయే రోజుల్లో ఈ బ్యూటీ పెద్ద హీరోలతో అవకాశాలు అందుకుంటుందో లేదో చూడాలి.

# హీరోలపై సంచలన వ్యాఖ్యలు చేసిన కృతిసనన్!



మేల్ డామినేషన్ ఇండస్ట్రీ అంటూ బాలీవుడ్ పై ఇప్పటికే చాలా మంది భామలు తమ అసహనాన్ని వ్యక్తం చేసారు. హీరోతో సమాన పారితోషికానికి తామెందుకు అనర్హులం అంటూ గొంతెత్తిన సందర్భాలెన్నో ఉన్నాయి. మేల్ డామినేషన్ ఇండస్ట్రీలో ఫీమేల్ కి సరైన స్థానం లేదా? అంటూ ఎప్పటికప్పుడు ఎవరో ఒకరు స్పందిస్తూనే ఉంటుంది. కంగనా రనౌత్...ప్రియాంక చోప్రా... దీపికా పదుకొణే..కరీనా కపూర్ లాంటి సీనియర్ భామలెంతో మంది అసహనాన్ని వ్యక్తం చేసిన సందర్భాలున్నాయి. తాజాగా 'ది క్రూ' సినిమాని అడ్డుపెట్టుకుని జాతీయ ఉత్తమ నటి కృతిసనన్ నిప్పులు చెరిగే ప్రయత్నం చేసింది.కథానాయకులు ఎవరూ లేకపోయినా 'ది క్రూ' బాగా ఆడుతుంది. మంచి వసూళ్లు సాధిస్తుంది. ఇందులో మెయిన్ లీడ్స్ చేసిన వారు ముగ్గురు మహిళలే. సినిమా ఇప్పటికే వంద కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. సినిమాలో కేవలం పెద్ద హీరోలు ఉన్నంత మాత్రాన ప్రేక్షకులు థియేటర్ కి పరిగెత్తుకుని రారు. కథ బాగుంటే అందులో ప్రధాన పాత్రధారులు ఆడా? మగా అనే తారతమ్యం చూడరు. కానీ దురదృష్టవశాత్తు కొందరు దర్శక-నిర్మాతల్లో సైతం మహిళా ప్రాధాన్య సినిమాలకు ప్రేక్షకులు రారు.తాము చెల్లించిన టికెట్ కి సరైన న్యాయం జరగదని ప్రేక్షకులు భావిస్తారు. ఇక్కడ ప్రేక్షకులు కూడా మారాలి. బాక్సాఫీస్ నెంబర్లతో లేడీ ఓరియేంటెడ్ చిత్రాలు ఎలాంటి ఫలితాలు సాధించాయి అన్నది ఆలోచించాలి. మాలాంటి వారి సినిమాలు కూడా అద్భుతాలు సృష్టిస్తాయని గమనించాలి' అని పేర్కొంది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట హాట్ టాపిక్ గా మారాయి. ఎలాంటి జంకు బెంకు లేకుండా అమ్మడు బాలీవుడ్ హీరోలపై సెటైర్లు వేసిందంటూ నెట్టింట ప్రచారం ఊపందుకుంది.మరికొంత మంది బాలీవుడ్ లో ఉన్నదే కృతిసనన్ ఓపెన్ గా చెప్పిందని...జరుగుతోన్న వాస్తవం అదేనంటూ ఆమెకి మద్దతుగానూ నిలుస్తున్నారు. మొత్తానికి కృతిలో కూడా తిరుగుబాటు ధోరణి మొదలైందని తెలుస్తోంది. ఈ అమ్మడు తెలుగులో కూడా సినిమాలు చేసిన సంగతి తెలిసిందే. మహేష హీరోగా నటించిన వన్ నేనొక్కడినే చిత్రంతో ముందుగా టాలీవుడ్ లో నే లాంచ్ అయింది. ఆ తర్వాత మరికొన్ని చిత్రాల్లో నటించింది. కానీ ఇక్కడ నిలదొక్కుకోవడంలో విఫలమైంది.

# నేషనల్ క్రష్..

## ఫ్లవర్ కంటే సుకుమారంగా..




ప్రతి ఏడది మినిమమ్ సాలిడ్ సక్సెస్ అందుకుంటూ కెరీర్ గ్రోత్ పెంచుకుంటున్న రష్మిక మందన్న సోషల్ మీడియాలో కూడా తన గ్లామర్ తో ఎప్పటికప్పుడు హైలెట్ గా నిలుస్తూనే ఉంటుంది. అమ్మడు గత ఏడాది యానిమల్ సినిమాతో ఎలాంటి సక్సెస్ అందుకుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఒక సినిమా తేడా కొట్టినా మళ్ళీ వెంటనే బౌన్స్ ప్యాక్ అయ్యేలా ప్లాన్ చేసుకుంటోంది.

%టాలీవుడ్ ఇండస్ట్రీలోనే కాకుండా అటు బాలీవుడ్ లో కూడా ఈ భామకు అవకాశాలు పెరుగుతూ ఉన్నాయి. ఇక వరల్డ్ వైడ్ గా ఈ బ్యూటీకి ఫ్యాన్స్ ఉన్నారు అని ఆమె సోషల్ మీడియా ఫాలోయింగ్ చూస్తేనే అర్థమవుతుంది. ఇక రీసెంట్ గా ఈ బ్యూటీ లైఫ్ స్టైల్ ఏషియా మ్యాగజైన్ ను ఇచ్చిన ఫోటోషూట్ లో చాలా సుకుమారంగా కనిపించింది. చిన్న గౌనులో అమ్మడు ఒక అందమైన ఫ్లవర్ తరహాలో స్టిల్ ఇచ్చింది అంటూ ఆమె ఫాలోవర్స్ పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు.రష్మిక మందన్న వెస్ట్రన్ ఆస్ట్రేలియా వండర్స్ ను ఎక్స్ ప్లోర్ చేస్తోంది అంటూ ఆ మ్యాగజైన్లో ఒక అందమైన క్యాప్షన్ కూడా ఉంది. రష్మిక ఎలాంటి స్టిల్ ఇచ్చిన కూడా అందులో ఆకట్టుకునే హావభావం ఉంటుంది అని మరోసారి రుజువయింది. ఇక ఈ బ్యూటీ తన స్లీవ్ లెస్ అందాలతో కూడా అబ్బాయిలను మతిపోగొట్టేసింది అని చెప్పవచ్చు. ఇక రష్మిక మందన సినిమాల విషయానికి వస్తే అమ్మడు యానిమల్ సినిమా తర్వాత మరింత బిజీగా మారిపోయింది.ఇప్పుడు ఆమెకు సౌత్ ఇండస్ట్రీలోనే కాకుండా బాలీవుడ్ లో కూడా చాలా అవకాశాలు వస్తూ ఉన్నాయి. కానీ తొందరపడకుండా మంచి కంటెంట్ ఉన్న సినిమాలను సెలెక్ట్ చేసుకునే ప్రయత్నం చేస్తోంది. గత ఏడాది విజయ్ తో వారిసు సినిమా కూడా చేయగా కమర్షియల్ గా సినిమా బాక్సాఫీస్ వద్ద బాగానే క్లిక్ అయింది. హిందీలో మిషన్ మజ్ను అనే సినిమా కూడా చేసింది.ప్రస్తుతం పుష్ప 2 సినిమా షూటింగ్ దశలో ఉన్న విషయం తెలిసిందే. ఈ సినిమా ఆగస్టులో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక ఆమె లిస్టులో రెయిన్ బో, ది గర్ల్ ఫ్రెండ్ అనే మరో రెండు సినిమాలు కూడా ఉన్నాయి. హిందీలో కూడా ఒక సినిమా షూటింగ్ దశలో ఉంది. తప్పకుండా పుష్ప సెకండ్ పార్ట్ కూడా బాక్స్ ఆఫీస్ వద్ద మంచి సక్సెస్ అయ్యే అవకాశం ఉంది. ఆ తర్వాత రష్మిక రేంజ్ మరింత పెరిగినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు.



# బుట్ట బొమ్మకి మళ్లీ హ్యాండ్ ఇచ్చారా..?

నిన్న మొన్నటిదాకా సూపర్ ఫాం లో ఉన్న హీరోయిన్ సడెన్ గా ఒక్క ఆఫర్ కూడా లేక కెరీర్ డైలమాలో పడేలా చేసుకుంది. స్టార్ హీరోల సరసన ఫస్ట్ ఆప్షన్ తనే అనిపించుకున్న అమ్మడు కాస్త స్టార్ ఛాన్స్ కాదు కనీసం ఏ అవకాశం కూడా ఇవ్వలేనంతగా దూరమైంది. మొన్నటిదాకా చేతి నిండా సినిమాలతో అదరగొట్టిన అమ్మడు కాస్త ఇప్పుడు చేతిలో సినిమా లేక ఖాళీ అయ్యింది. లేటెస్ట్ గా ఒక సినిమా డిస్కషన్ స్టేజ్ లో ఉందని అనుకుంటుండగా ఇప్పుడు ఆ ఛాన్స్ కూడా వేరే హీరోయిన్ కు దక్కిందని తెలుస్తుంది.టాలీవుడ్ లో అన్ లక్కీ టైం కొనసాగిస్తున్న హీరోయిన్ గా బుట్ట బొమ్మ పేరు వినిపిస్తుంది. దువ్వాడ జగన్నాథం ముందు రెండు సినిమాలు చేసినా అమ్మడు వాటితో సక్సెస్ అందుకోలేదు. డీజేతో అమ్మడు ఆడియన్స్ మనసులు గెలిచింది. ఇక అప్పటి నుంచి వరుస స్టార్ సినిమాలతో దూసుకెళ్లింది. యాక్టింగ్ పరంగా సోసోగానే అనిపించినా గ్లామర్ షోలో ఫస్ట్ క్లాస్ మార్కులు కొట్టేసిన పూజా హెగ్డే టాలీవుడ్ లో టాప్ ప్లేస్ దక్కించుకుంది.అయితే సడెన్ గా వరుస ఫ్లాపులు ఆమె గ్రాఫ్ పడిపోయేలా చేసింది. సినిమాలు ఆడకపోవడంతో ఆమెకు ఛాన్సులు కూడా కరువయ్యాయి. మహేష్ గుంటూరు కారం నుంచి తప్పుకోవడం ఆమెను మరింత రిస్క్ లో పడేసింది. అయితే న్యాచురల్ స్టార్ నాని హీరోగా సుజిత్ డైరెక్షన్ లో చేయబోయే సినిమాలో పూజా హెగ్డే నటిస్తుందని టాక్ వినిపించింది. అయితే పూజాని అనుకున్నారో లేదో కానీ ఇప్పుడు ఆమె ప్లేస్ లో మిస్టర్ బచ్చన్ హీరోయిన్ భాగ్య శ్రీ బోర్స్ ని హీరోయిన్ గా ఫిక్స్ చేస్తున్నారట.పూజా హెగ్డే దాదాపు ఫిక్స్ అనుకుంటున్న ఈ ఒక్క ఆఫర్ కూడా ఆమె చేతి నుంచి జారిపోయింది. సో టాలీవుడ్ లో పూజా బ్యాడ్ టైం ఇంకా కొనసాగుతూనే ఉంది. రవితేజ, నాని ఇలా టైర్ 2 హీరోల సినిమాల్లో కూడా పూజాని తీసుకునేందుకు ఆసక్తి చూపించట్లేదు. అందుకే బాలీవుడ్ వైపే ఆఫర్ల కోసం ప్రయత్నాలు చేస్తుంది పూజా హెగ్డే. నాగ చైతన్య హీరోగా చేస్తున్న నెక్స్ట్ సినిమాలో పూజా బేబికి ఛాన్స్ ఇస్తున్నారని టాక్ నడుస్తుంది.

చైతు సినిమా ఒక లైలా కోసం సినిమాతోనే తెలుగు తెరకు పరిచయమైన పూజా హెగ్డే ఈ టఫ్ టైం లో మళ్లీ రెండోసారి కూడా చైతన్య సినిమా తోనే రాబోతుంది. మరి ఈ ఛాన్స్ అమ్మడికి మరిన్ని అవకాశాలు వచ్చేలా చేస్తుందా లేదా అన్నది చూడాలి.